MRR 69 TV


అవినీతిపై అక్షర సమరం

మన అంకుశం

సంచలన సాయంకాలం దినపత్రిక




ఎడిటర్ : మచ్చా రామలింగారెడ్డి | సంపుటి : 6 | సంచిక : 47 | శనివారం 21 మార్చి 2026 | పేజీలు : 4 | వెల : 3/-



# భక్తుల నమ్మకాన్ని కాపాడాలి..
# కల్తీ నివారించాలి



**నాణ్యమైన ప్రసాదాన్ని అందించాలి**

**దేశంలోనే తిరుమలలో అడ్డూ టెస్టింగ్ కోసం హై--టెక్ ల్యాబ్**

**అత్యాధునిక ఫుడ్ అనాలసిస్ ల్యాబ్ ప్రారంభోత్సవంలో సీఎం చంద్రబాబు**

**(అంకుశం, తిరుమల, మార్చి 21):**

భక్తుల నమ్మకానికి చిన్నపాటి విఘాతం కూడా కలిగించకూడదని.. వారి నమ్మకాన్ని కాపాడేలా నిరంతరం కృషి చేస్తూనే ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు టీటీడీ అధికారులను ఆదేశించారు. భక్తులకు నాణ్యమైన ప్రసాదాన్ని, తాగునీటిని అందించేందుకు టెక్నాలజీని వినియోగిస్తూ చిత్తశుద్ధితో పని చేయాలని సీఎం సూచించారు. కలియుగ వైకుంఠం తిరుమలకు వచ్చే కోట్లాది మంది భక్తుల నమ్మకం, విశ్వాసాలను మరింత పెంచేలా... ఆరోగ్య భద్రతే ధ్యేయంగా టీటీడీ మరో చారిత్రాత్మక అడుగు వేసింది. స్టేట్ ఫుడ్ ల్యాబొరేటరీ, ఊ అఐ సంయుక్తంగా టీటీడీ సహకారంతో రూ.25 కోట్ల వ్యయంతో నిర్మించిన అత్యాధునిక వాటర్ -- ఫుడ్ అనాలసిస్ ల్యాబ్‌ను సీఎం చంద్రబాబు శనివారం ప్రారంభించారు. దేశంలోనే ఒక ఆలయం కోసం ఏర్పాటు చేసిన మొట్టమొదటి అత్యున్నత ప్రమాణాలు కలిగిన ల్యాబ్ ఇదే కావడం విశేషమని సీఎం చంద్రబాబు ఈ సందర్భంగా అభిప్రాయపడ్డారు. ల్యాబ్ ప్రారంభోత్సవం అనంతరం ముఖ్యమంత్రి ల్యాబ్ లోని ప్రతి విభాగాన్ని క్షుణ్ణంగా పరిశీలించారు. ల్యాబ్ పనితీరు, సామర్థ్యం గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రసాదాల తయారీలో వాడే ముడి పదార్థాల నాణ్యతను ఏ స్థాయిలో విశ్లేషించవచ్చని ముఖ్యమంత్రి ప్రశ్నించారు. 12 వేల చదరపు అడుగుల విస్తీర్ణంలో కెమికల్, మైక్రోబయాలజీ విభాగాలుగా దీనిని నిర్మించామని, 1981లో నీటి పరీక్షల కోసం చిన్నదిగా ప్రారంభమైన ఈ విభాగం, ఇప్పుడు నెలకు 1,000 నుండి 1,500 శాంపిళ్లను విశ్లేషించే స్థాయికి చేరడం పట్ల సీఎం సంతృప్తి వ్యక్తం చేశారు. శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వాడే నెయ్యి, ఇతర పదార్థాల కల్తీ నివారణకు తీసుకుంటున్న చర్యలపై ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అడిగి తెలుసుకున్నారు. కల్తీ జరగకుండా ఎలాంటి జాగ్రత్తలు - మిగతా2లో







# సామాన్య భక్తుడిలా సీఎం చంద్రబాబు శ్రీవారి దర్శనం



**వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారా వెళ్లిన చంద్రబాబు**

**మనవడు దేవాన్‌ఈ?ష పుట్టిన రోజు సందర్భంగా అన్నదానం ట్రస్టుకు రూ.44 లక్షల విరాళం**

**భక్తులకు అన్న ప్రసాదం వడ్డించిన సీఎం చంద్రబాబు దంపతులు**

**(అంకుశం, తిరుమల, మార్చి 21):**

కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వర స్వామిని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు శనివారం తన కుటుంబ సభ్యులతో కలిసి దర్శించుకున్నారు. తన మనవడు దేవాన్‌ఈ?ష జన్మదినాన్ని పురస్కరించుకుని తిరుమల విచ్చేసిన సీఎం కుటుంబం, భక్తిశ్రద్ధలతో శ్రీవారిని కొలుచుకున్నారు. ముఖ్యమంత్రి వెంట ఆయన సతీమణి భువనేశ్వరి, తనయుడు, మంత్రి నారా లోకేష్, మనవడు దేవాన్‌ఈ?ష ఉన్నారు. దర్శనం అనంతరం టీటీడీ వేద పండితులు సీఎం కుటుంబానికి వేదాశీర్వచనమిచ్చారు. టీటీడీ ఈవో ముద్దాడ రవిచంద్ర శ్రీవారి ప్రసాదాన్ని అందజేశారు. దేవాన్‌ఈ?ష పుట్టినరోజు సందర్భంగా సీఎం కుటుంబం ఒక రోజు అన్నదానానికి అయ్యే - మిగతా2లో

## త్వరలో తెలంగాణకు ప్రధాని మోదీ!



**హైదరాబాద్**

ప్రధాని నరేంద్ర మోదీ త్వరలోనే తెలంగాణలో పర్యటించనున్నట్టు సమాచారం. రానున్న పది, పదిహేను రోజుల్లో మోదీ పర్యటన ఉండే అవకాశం ఉంది. మోదీ పర్యటన, జీహెచ్ఎంసీ ఎన్నికలే ప్రధాన ఎజెండాగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డి పార్టీ నేతలతో సమావేశం కానున్నారు. వివరాల మేరకు.. తమిళ నాడు అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ప్రధాని మోదీ.. తమిళనాడులో ఎన్నికల ప్రచారంలో పాల్గొననున్నారు. ఈ క్రమంలో మోదీ తెలంగాణలో - మిగతా3లో

# గ్రామ సర్పంచ్ నుంచి శాసనసభ దాకా 'ఉన్నం'

**అనారోగ్యంతో మృతి చెందిన కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే హనుమంతరాయ చౌదరి**

**మృతి టీడీపీకి తీరని లోటు: సీఎం చంద్రబాబు**

**(అంకుశం, అనంతపురం, మార్చి 21):**

రాజకీయాల్లో నీతికి నిర్వచనం చెప్పిన వ్యక్తి ఉన్నం హనుమంతరాయ చౌదరి. మంచి వ్యక్తిగా పేరు సంపాదించుకోవడమే కాకుండా రాజకీయ ప్రత్యర్థిని సైతం ఆప్యాయంగా పలకరించే ఆయన రాజకీయాల్లో ఇంతింతై వటుడింతై అన్నట్లు గ్రామ సర్పంచ్ నుంచి ఎమ్మెల్యే దాకా ఎదిగారు. అంతేకాకుండా తెలుగుదేశం పార్టీలో జిల్లా, రాష్ట్రస్థాయి పదవులు చేపట్టారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి కొంత కాలంగా అనారోగ్య సమస్యలతో బాధపడుతుతూ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ శుక్రవారం రాత్రి మృతి చెందారు. ఉన్నం హనుమంతరాయ చౌదరి కళ్యాణదుర్గం నియోజకవర్గం నుంచి టీడీపీ తరపున 2014లో ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. కళ్యాణదుర్గం మండలం ఎర్రంపల్లి గ్రామానికి చెందిన ఆయన తొలుత వార్డు సభ్యుడిగా అనంతరం అదే గ్రామానికి సర్పంచ్‌గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. టీడీపీలో చేరిన అనంతరం మండల టీడీపీ అధ్యక్షుడిగా, సింగిల్ విండో అధ్యక్షుడిగా, ఉమ్మడి అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా దాదాపు పదేళ్లు కొనసాగి పార్టీకి ఎనలేని సేవలు అందించారు. రాష్ట్ర స్థాయిలో టీడీపీ రైతు విభాగం అధ్యక్షుడుగా 10 ఏళ్లు, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మార్క్‌ఫెడ్ చైర్మన్‌గా 1998 నుంచి 2004 వరకు, ప్రస్తుతం టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఉన్నారు. హనుమంతరాయ చౌదరి మృతి పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సీనియర్ నేత అయిన హనుమంతరాయ చౌదరి మరణం జిల్లాలో - మిగతా2లో





**ఆరు గ్యారంటీల్లో అరగ్యారంటీ కూడా**

## ఇప్పటివరకు అమలు కాలేదు

**హైదరాబాద్**

ఆరు గ్యారంటీలపై సీఎం రేవంత్ రెడ్డి సంతకం చేసిన దస్త్రం కనిపించకుండా పోయిందన్న బీఆర్ఎస్ నేత కేటీఆర్ కాంగ్రెస్ ప్రభుత్వం 4 కోట్ల మందికి టోపీ పెట్టిందని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ సీనియర్ నేతలు, లీగల్ సెల్ విభాగంతో కేటీఆర్ సమావేశం అయ్యారు. ఆరు గ్యారెంటీలకు చట్టబద్ధత అంశంపై ప్రైవేట్ మెంబర్ బిల్లుపై చర్చించారు. అనంతరం కేటీఆర్ మీడియా సమావేశంలో మాట్లాడారు. సీఎం రేవంత్ రెడ్డి ప్రమాణస్వీకారం రోజున 6 గ్యారంటీల దస్త్రంపై సంతకం చేశారని, అభయహస్తం అనే దస్త్రంపై -

# సాగునీటి రంగానికి తగ్గిన బడ్జెట్

-మొదటిపేజీ తరువాయి



అన్నిశాఖల మాదిరే నీటి పారుదల రంగానికి సర్కార్ పెద్ద పీట వేసింది. కానీ గతంతో పోలిస్తే అది కాస్త తక్కువగానే ఉంది. గత బడ్జెట్‌లో సాగు నీటి రంగానికి రూ.23 వేల 373 కోట్లు ఉండగా, 2026-27లో రూ.22 వేల 615 కోట్లు ప్రభుత్వం కేటాయించింది. నిర్వహణా పద్దు కింద రూ.10 వేల 743 కోట్లు, ప్రగతి పద్దు కింద రూ.11 వేల 872 కోట్లు పొందుపరిచారు. గతేడాదితో పోలిస్తే ప్రగతి పద్దు చాలా స్వల్పంగా పెరగ్గా, నిర్వహణా పద్దు తగ్గింది. నిర్వహణా పద్దు కింద భారీ నీటి పారుదల ప్రాజెక్టుల రుణాలకు చెందిన చెల్లింపుల కోసం నిధులు పొందుపరిచారు.

కాళేశ్వరం ఎత్తిపోతల పథకం కార్పొరేషన్ కింద తీసుకున్న రుణాల చెల్లింపు కోసం రూ.6 వేల 191 కోట్లు కేటాయించారు. జల వనరుల మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ ద్వారా వివిధ ప్రాజెక్టులకు తీసుకున్న రుణాల చెల్లింపులకు రూ.2 వేల 688 కోట్లు బడ్జెట్?లో కేటాయించారు. సాగు నీటి ప్రాజెక్టుల నిర్వహణ, మరమ్మతుల కోసం ఆపరేషన్ అండ్ మెయింటనెన్స్ (ఓ అండ్ ఎం) విభాగానికి రూ.350 కోట్లు కేటాయించారు. అందులో ఆనకట్టలు, సంబంధిత పనుల కోసం రూ.200 కోట్లు ఉండగా, కాల్వల నిర్వహణకు రూ.150 కోట్లు ఉన్నాయి. 2023 డిసెంబర్‌లో కాంగ్రెస్ ప్రభుత్వం బాధ్యతలు చేపట్టినప్పటి నుంచి సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయడం ప్రభుత్వ ప్రాధాన్యతల్లో ఒకటిగా భావిస్తుంది.

వారసత్వంగా వచ్చిన పెండింగ్ ప్రాజెక్టులు, కొనసాగుతున్న ప్రాజెక్టుల పూర్తికి ప్రాధాన్యత ఇస్తున్నట్లు పేర్కొంది. పాలమూరు-రంగారెడ్డి, కల్వకుర్తి, నెట్టెంపాడు, భీమా, మక్తల్-నారాయణపేట-కొడంగల్ ఎత్తిపోతల పథకాలు, ఎస్?ఎల్?బీసీ, ఉదయ సముద్రం, డిండి, జూన్‌పాడు, మోతె, దేవాదుల, సీతారామ, చిన్న కాళేశ్వరం ఎత్తిపోతల పథకాలతో పాటు గౌరవెల్లి, ఎర్రుపాలెం లిఫ్ట్, ఇతర ముఖ్యమైన ప్రాజెక్టులను పూర్తి చేసే దిశగా కృషి చేస్తున్నట్లు వివరించింది.

**ఏ ప్రాజెక్టుకు ఎన్ని రూ.కోట్లు కేటాయించారంటే**

ప్రగతి పద్దు కింద కేటాయింపుల్లో ఉమ్మడి మహబూబ్‌నగర్, నల్గొండ జిల్లాల్లో పలు దశల్లోని ప్రాజెక్టులకు ప్రాధాన్యమిచ్చారు. ఎస్.జైపాల్ రెడ్డి పాలమూరు - రంగారెడ్డి ఎత్తిపోతల పథకానికి రూ.1800 కోట్లు ప్రతిపాదించారు. మక్తల్ - నారాయణపేట - కొడంగల్ ఎత్తిపోతలకు రూ.11 వందల 1, కల్వకుర్తి ఎత్తిపోతలకు రూ.800 కోట్లు, నెట్టెంపాడుకు రూ.250, రూ.బీమాకు రూ.119, జూరాలకు రూ.90, కోయిల్ సాగర్‌కు రూ.71 కోట్లు పొందుపరిచారు. నల్గొండ జిల్లాలోని ఎస్?ఎల్?బీసీకి రూ.800, డిండికి రూ.600, ఎర్రుపాలెం ఎత్తిపోతలకు రూ.369 కోట్లు, ఎస్సారెస్పీకి రెండో దశకు రూ.249, నాగార్జునసాగర్ ప్రాజెక్టుకు సంబంధించి రూ.196 కోట్లు కేటాయించారు.

ఎల్లంపల్లికి రూ.449, దేవాదులకు 445, సీతారామ ఎత్తిపోతలకు 320, వరద కాల్వకు రూ.249 కోట్లు పొందుపర్చారు. కాళేశ్వరం ప్రాజెక్టుకు ప్రగతి పద్దులో భారీగా తగ్గించి కేవలం రూ.230 కోట్లు మాత్రమే ప్రతిపాదించారు. లోయర్ పెన్‌గంగకు రూ.177, ఎస్సారెస్పీ తొలి దశకు రూ.120, మంచిర్యాలకు ప్రొటెక్షన్ వాల్స్ కోసం రూ.115, మొడికుంట వాగుకు 90, నిజాంసాగర్ ఆధునికీకరణ పనులకు రూ.71 కోట్లు కేటాయించారు. గత ప్రభుత్వం చేసిన చారిత్రక తప్పిదాన్ని సరిదిద్ది, ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రాణహిత-చేవెళ్ల ప్రాజెక్టును చేపడుతున్నట్లు తెలిపిన ప్రభుత్వం, ఆ ప్రాజెక్టు కోసం రూ.52 కోట్లు ప్రతిపాదించింది.

**చిన్న నీటి పారుదల రంగానికి కేటాయింపులు ఇవే**

చిన్న నీటి పారుదల రంగానికి రూ.2080 కోట్లు కేటాయించారు. చిన్న నీటి వనరుల నిర్మాణం, మరమ్మతులకు రూ.610 కోట్లు, ఎత్తిపోతల పథకాలకు రూ.170, ఐడీసీ పరిధిలో ఎత్తిపోతల పథకాలకు రూ.510 కోట్లు ప్రతిపాదించారు. చెరువుల పునరుద్ధరణకు 122, మిషన్ కాకతీయకు రూ.459 కోట్లతో పాటు వరద నియంత్రణ కోసం రూ.280 కోట్లు కేటాయించారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణకు దక్కాల్సిన న్యాయమైన వాటా కోసం సుప్రీంకోర్టు, ట్రైబ్యునల్, చట్టబద్ధమైన సంస్థలు, కేంద్రం వంటి ప్రతి వేదిక పైనా ప్రభుత్వం సమర్థంగా పోరాడిందని బడ్జెట్ ప్రసంగంలో తెలిపింది. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల అనేక ప్రాజెక్టుల్లో పూడిక పేరుకుపోయిందన్న సర్కార్, పైలట్ పద్ధతిన పూడికతీత ప్రారంభించినట్లు పేర్కొంది.

# అన్నా అలా... తమ్ముడు ఇలా...





**నల్గొండ :** కోమటిరెడ్డి బ్రదర్స్. తెలంగాణ పాలిటిక్స్‌లో ఇదో ట్యాగ్ లైన్. అందుకు తగ్గట్లు వారు కూడా ఓ బ్రాండ్ క్రియేట్ చేసుకున్నారు. కానీ ఆ అన్నదమ్ముళ్ల తీరే సమ్‌థింగ్ డిఫరెంట్. కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, రాజగోపాల్‌రెడ్డి ఇద్దరు సిట్టింగ్ ఎమ్మెల్యేలు. వెంకట్‌రెడ్డి ఆల్రెడీ మంత్రిగా ఉన్నారు. ఆర్ అండ్ బీ, సినిమాటోగ్రఫీ శాఖలు నిర్వహిస్తున్నారు. రాజగోపాల్‌రెడ్డి అమాత్య యోగం దక్కట్లేదన్న అసంతృప్తితో రగిలిపోతున్నారు. సీఎం రేవంత్ టార్గెట్‌గా బాణాలు ఎక్కుపెడుతున్నారు. ఈ క్రమంలో ఆ బ్రదర్స్ రూటు సెపరేటు అయిపోయింది. వెంకట్‌రెడ్డి సీఎం రేవంత్‌కు పాజిటివ్ వాయిస్ వినిపిస్తూనే అప్పుడప్పుడు ట్విస్టులు ఇస్తున్నారు. ఇక రాజగోపాల్‌రెడ్డి మాత్రం మంత్రి పదవి దక్కే వరకు తగ్గేదేలే అన్నట్లుగా అసంతృప్తి సెగ రాజేస్తున్నారు. దీంతో ఈ ఇద్దరు బ్రదర్స్ తీరు కాంగ్రెస్ పార్టీలో చర్చనీయాంశంగా మారింది. సీఎం రేవంత్‌కు కంట్లో నలుసులా..కొరకరాని కొయ్యలా తయారైందట.కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉండి..సినిమా అవార్డుల ప్రదానోత్సవానికి దుమ్మా కొట్టడం హాట్ టాపిక్‌గా మారింది. గద్దర్ అవార్డ్స్ ఫంక్షన్‌లో కోమటిరెడ్డి కనిపించకపోవడం చర్చనీయాంశం అవుతోంది. కోమటిరెడ్డి తన శాఖను గాలికి వదిలేసి..లేనిపోని ఇష్యూల జోలికి వెళ్తున్నారన్న గాసిప్స్ చక్కర్లు కొడుతున్నాయి. అసలు తన శాఖలో జరిగే వ్యవహారాలు తనకు తెలియదన్నట్లుగా అప్పుడప్పుడు స్టేట్‌మెంట్లు ఇస్తూ చర్చకు దారి తీస్తున్నారాయన. సినిమా టికెట్ల రేట్ల పెంపుతో తనకు సంబంధం లేదని ఓసారి..ఇక నుంచి ఏ సినిమాకు టికెట్ల రేట్ల పెంపు ఉండదని మరోసారి పొంతన లేని వ్యాఖ్యలు చేసిన ఆయన ఇప్పుడు ఇంకో ట్విస్ట్ ఇచ్చారు. సినిమాటోగ్రఫీ శాఖ మంత్రిగా ఉండి..ఏకంగా గద్దర్ అవార్డుల ప్రదానోత్సవానికి హాజరు కాలేదు. అయితే బిజీగా ఉండటం వల్లే రాలేదా? లేక వెంకట్‌రెడ్డి అసంతృప్తిగా ఉన్నారా? అనేది ఇంట్రెస్టింగ్‌గా మారింది. ఇంతకంటే రెండ్రోజుల ముందే జగ్గారెడ్డిని పీసీసీ చీఫ్‌గా చేయాలని ఓ గత్తర లేపారు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి. జగ్గారెడ్డి మరో పీజేఆర్ అని..ఆయన లాంటి మాస్ లీడర్‌ను టీపీసీసీ చీఫ్‌గా నియమిస్తే వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి 100 సీట్లు వస్తాయంటూ చర్చకు తెరలేపారు. దీంతో వెంకట్‌రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్‌లోని బీసీ నేతల నుంచి వ్యతిరేకత వ్యక్తం అవుతోందట.ఇక ఇప్పటికే మంత్రి పదవి విషయంలో అన్నదమ్ముళ్ల మధ్య కోల్డ్ వార్ నడుస్తుందని అంటుంటారు. వెంకట్‌రెడ్డిని తప్పిస్తే తప్ప రాజగోపాల్‌రెడ్డికి మంత్రి పదవి ఇచ్చే అవకాశం లేదన్న అభిప్రాయంలో అధిష్టానం ఉందంటున్నారు. అయితే వెంకట్‌రెడ్డే మంత్రిగా కొనసాగాలని కోరుకుంటున్నారట రేవంత్. రాజగోపాల్‌రెడ్డిని మంత్రివర్గంలోకి తీసుకునేందుకు ఆసక్తి చూపట్లేదట. ఇదే రాజగోపాల్‌రెడ్డి ఫ్రస్ట్రేషన్‌కు కారణమంటున్నారు. ఈ క్రమంలోనే అన్నదో దారి అయితే.. తమ్ముడిది మరో దారి అన్నట్లుగా మారిపోయిందని అంటున్నారు. ట్రిపుల్ ఆర్ రోడ్డు విషయంలో నిర్వాసితుల పక్షాన రాజగోపాల్‌రెడ్డి వాయిస్ వినిపిస్తే..రీజనల్ రింగ్ రోడ్డు పూర్తి చేయడం తన టార్గెట్ అంటూ చెప్పుకుంటూ వస్తున్నారు వెంకట్‌రెడ్డి. ట్రిపుల్ ఆర్ కోసం భూసేకరణ త్వరగా పూర్తి చేయాలంటూ అధికారులను ఉరుకులు, పరుగులు పెట్టిస్తున్నా రాయన. ఇక నల్గొండ డీసీసీ అధ్యక్షుడు పున్నా కైలాష్ నేత నియామకంపై వెంకట్‌రెడ్డి సుర్రుబుర్రులాడితే.. రాజగోపాల్ రెడ్డి కైలాష్ నేతకు పగ్గాలు అప్పజెప్పడాన్ని స్వాగతించారు. ఇక సీఎం రేవంతే ఇంకో పదేళ్లు సీఎంగా ఉండాలని ఆకాంక్షిస్తూ..దేవుడ్ని కోరుకున్నాని వెంకట్‌రెడ్డి చెప్తే..తానే సీఎం అని రేవంత్ ఎలా చెప్పుకుంటారంటూ అటాక్ చేశారు రాజగోపాల్‌రెడ్డి. తనకు మంత్రి పదవి ఇవ్వట్లేదన్న అసంతృప్తితో పలువురు ఎమ్మెల్యేలతో రాజగోపాల్‌రెడ్డి డిన్నర్ మీటింగ్ నిర్వహించారన్న టాక్ కూడా అధికార పార్టీని కలవరపెడుతోంది.ఇలా ఇష్యూ ఏదైనా..టాపిక్ మరేదైనా.. చెరో తీరు స్పందిస్తూ అన్నదమ్ముళ్లు సీఎం రేవంత్‌కు కొరకరాని కొయ్యలా మారారాన్న గుసగుసలు వినిపిస్తున్నాయి. కరువమంటే కప్పుకు కోపం.. విడవమంటే పాముకు కోపం అన్నట్లుగా..కోమటిరెడ్డి బ్రదర్స్ ఎవరి మాట వినే పరిస్థితి లేదట. పైగా తీరు మార్చుకోమని చెప్పే సాహసం కూడా ఎవరూ చేయట్లేదట. దీంతో వాళ్లిద్దరి తీరుతో సీఎం రేవంత్ విసిగిపోయారని ఇన్ సైడ్ టాక్. వెంకట్‌రెడ్డి వ్యవహార శైలి మారేదెప్పుడో? రాజగోపాల్‌రెడ్డి అసంతృప్తి చల్లారేదెప్పుడో చూడాలి.

# టిక్కెట్ లేని ప్రయాణికుల నుంచి రూ.223 కోట్ల వసూళ్లు

**హైదరాబాద్ :** దక్షిణ మధ్య రైల్వే ప్రస్తుత 2025-26 ఆర్థిక సంవత్సరంలో టికెట్ తనిఖీ ప్రక్రియలో రూ. 223.60 కోట్ల రికార్డు ఆదాయాన్ని రాబట్టినట్లు రైల్వే అధికారులు విడుదల చేసిన ప్రకటనలో పేర్కొన్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి రైల్వే బోర్డు నిర్దేశించిన రూ . 221.08 కోట్ల లక్ష్యాన్ని, సంవత్సరం ముగియడానికి 14 రోజుల ముందే ఈ జోన్ అధిగమించింది. ఏ ఆర్థిక సంవత్సరంలోనైనా టికెట్ తనిఖీ ద్వారా వచ్చిన అత్యధిక ఆదాయం ఇదే కావడం విశేషం. ఇంతకు ముందు 2023-24 సంవత్సరం లో రూ . 220.81 కోట్ల ఆదాయం వచ్చింది.టికెట్ లేని ప్రయాణం, ముందుగా బుక్ చేయని లగేజీ మొదలైన వాటిపై నమోదైన కేసుల ద్వారా ఈ ఆదాయం ఆర్జించినట్లు దక్షిణ మధ్య రైల్వే తెలిపింది. ఈ జోన్ ప్రస్తుత సంవత్సరంలో, 2025 అక్టోబర్ 18 న ఒకే రోజులో టికెట్ తనిఖీ ద్వారా రూ . 1.85 కోట్ల రికార్డు ఆదాయాన్ని ఆర్జించింది. రైల్వేలలో టిక్కెట్ల తనిఖీ



అనేది, టిక్కెట్టు లేని, సరైన ఆధారాలు లేకుండా చేసే ప్రయాణాలను అరికట్టడంలో కీలక పాత్ర పోషిస్తుంది. ఇది అలవాటుగా ప్రతినిత్యం టిక్కెట్లు లేకుండా ప్రయాణం చేసేవారిని నిరోధిస్తూ, బుకింగ్ విండోల ద్వారా టిక్కెట్ల అమ్మకాలు పెరగడానికి దోహదపడుతుంది.రైలు ప్రయాణంలో అధీకృత టిక్కెట్ లేదా ప్రయాణ పత్రం కలిగి ఉండటం ప్రాముఖ్యత గురించి సాధారణ ప్రజలలో అవగాహన కల్పించడానికి కూడా ఇది సహాయపడుతుందని రైల్వే అధికారులు తెలిపారు. అంతేకాకుండా టిక్కెట్ల తనిఖీ చెల్లుబాటు అయ్యే టిక్కెట్లతో ప్రయాణించడంలో ఉండే సౌకర్యం గురించి ప్రయాణికులకు మార్గనిర్దేశం చేయడానికి తోడ్పడుతుంది. ప్రయాణీకుల సౌకర్యాన్ని మెరుగుపరచడానికి, టిక్కెట్ల అమ్మకాలను పెంచడానికి, బుకింగ్ విండోతో పాటు, టిక్కెట్ల జారీ కోసం టిక్కెటింగ్ వ్యవస్థలో అనేక డిజిటల్ కార్యక్రమాలు ప్రవేశపెట్టినట్లు రైల్వే అధికారులు తెలిపారు. ఈ డిజిటల్ కార్యక్రమాలలో రైల్ వన్ యాప్, బుకింగ్ కౌంటర్ల దగ్గర ఏటీవీఎంలు, స్టేషన్లలో క్యూఆర్ కోడ్‌ల టిక్కెట్ కొనుగోలు అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని దక్షిణ మధ్య రైల్వే జనరల్ మేనేజర్ సంజయ్ కుమార్ శ్రీవాస్తవ పేర్కొన్నారు.

## భక్తుల నమ్మకాన్ని కాపాడాలి.. కల్తీ నివారించాలి

-మొదటిపేజీ తరువాయి

తీసుకుంటున్నారని అధికారులను ప్రశ్నించారు. 2024 నవంబరులో చీఈఈఆ సంస్థ విరాళంగా అందించిన ఆధునిక యంత్రాల ద్వారా నెయ్యి స్వచ్ఛతను అత్యంత శాస్త్రీయంగా ఇక్కడే నిర్ధారించవచ్చని అధికారులు వెల్లడించారు. 2025 జూలై నుంచి నెయ్యి నాణ్యతపై విస్తత స్థాయిలో పరీక్షలు నిర్వహిస్తున్నామని, దీనివల్ల కల్తీకి ఏమాత్రం అవకాశం ఉండదని ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ముడి పదార్థాల్లో ఉండగలిగే పురుగు మందుల అవశేషాలు, యాంటీ బయోటిక్స్, లెడ్, ఆర్సినిక్ వంటి హెవీ మెటల్స్ కనుగొనే సామర్థ్యం ఉన్న పరికరాలను కూడా ఈ ల్యాబులో ఏర్పాటు చేసినట్లు అధికారులు వివరించారు. బ్యాక్టీరియా గుర్తింపు కోసం ప్రత్యేకంగా క్లీన్ రూమ్, ఎయిర్ హ్యాండ్లింగ్ సిస్టమ్ వంటి భద్రతా ప్రమాణాలను చూసి ముఖ్యమంత్రి అభినందించారు. శ్రీవారి ప్రసాదాల పట్ల భక్తులకు ఉన్న అపారమైన నమ్మకాన్ని కాపాడటమే తమ ప్రభుత్వ ప్రథమ కర్తవ్యంగా అధికారులు పని చేయాలని స్పష్టం చేశారు. కేవలం ల్యాబ్ పరీక్షలకే పరిమితం కాకుండా, అన్నప్రసాద కేంద్రాల్లోని వంటశాలల శుభ్రతపై నిరంతర తనిఖీలు నిర్వహించి పరిశుభ్రతను నిర్ధారించాలని ఆదేశించారు. టీటీడీ తీసుకున్న ఈ చర్యలు శ్రీవారి ప్రసాదాల పట్ల మరింత నమ్మకాన్ని, విశ్వాసాన్ని పెంచాలని ముఖ్యమంత్రి ఆకాంక్షించారు. భక్తుల ఆరోగ్య రక్షణకు మాత్రమే కాకుండా, తిరుమలలో చేపట్టిన ఫుడ్ సేఫ్టీ చర్యలు దేశానికే ఒక ఆదర్శంగా నిలుస్తాయని ముఖ్యమంత్రి కొనియాడారు. ఈ కార్యక్రమంలో మంత్రి సత్య కుమార్ యాదవ్, టీటీడీ పాలకమండలి సభ్యులు, ఉన్నతాధికారులు, ఫుడ్ -- సేఫ్టీ ల్యాబ్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ సర్పంచ్ నుంచి శాసనసభ దాకా 'ఉన్నం'

-మొదటిపేజీ తరువాయి

పార్టీకి లోటు అని వ్యాఖ్యానించారు. వార్డు సభ్యుడిగా ప్రజాసేవను ప్రారంభించి, సర్పంచ్‌గా, మార్కెఫెడ్ జిల్లా చైర్మన్‌గా, 10 ఏళ్ల పాటు అనంతపురం జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా పని చేశారని సీఎం గుర్తు చేసుకున్నారు. 2014లో ఎమ్మెల్యేగా గెలిచి కళ్యాణదుర్గం నియోజకవర్గాన్ని అభివద్ధి బాటలో నడిపారని కొనియాడారు. ఆయన కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని ముఖ్యమంత్రి చంద్రబాబు తెలిపారు.

## సామాన్య భక్తుడిలా సీఎం చంద్రబాబు శ్రీవారి దర్శనం



-మొదటిపేజీ తరువాయి

ఖర్చు రూ.44 లక్షలను అన్నదాన ట్రస్టుకు విరాళంగా అందజేశారు. దేవాన్‌ఈ?ష పుట్టినప్పటి నుంచి ప్రతీ ఏడాది విరాళమిచ్చే సంప్రదాయాన్ని చంద్రబాబు కుటుంబం పాటిస్తోంది. దీంట్లో భాగంగా ఇప్పటివరకు 12 సార్లు విరాళమిచ్చారు. ముఖ్యమంత్రి హోదాలో మహా ద్వారా ప్రవేశం ద్వారా నేరుగా ఆలయంలోకి వెళ్లే వెసులుబాటు ఉన్నప్పటికీ సామాన్య భక్తుని మాదిరిగానే వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే దర్శనం చేసుకున్నారు. తొలిసారి సీఎం అయినప్పటి నుంచి వైకుంఠం క్యూ కాంప్లెక్స్ ద్వారానే శ్రీవారి దర్శనం చేసుకుంటున్న సీఎం... ఇప్పటికీ అదే ఆనవాయితీని పాటిస్తున్నారు. ఎప్పటిలా సామాన్య భక్తుని మాదిరిగానే శ్రీవారి పట్ల తనకున్న భక్తిని చాటుకున్నారు. శ్రీవారి దర్శనం అనంతరం ఆలయం నుంచి కాలినడకన తరిగొండ వెంగమాంబ అన్నదాన కాంప్లెక్స్ కు వెళ్లిన సీఎం కుటుంబం, అక్కడ భక్తులకు స్వయంగా అన్నప్రసాదాన్ని వడ్డించారు. ఈ సందర్భంగా భక్తులతో ముచ్చటిస్తూ వారి యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. తిరుమల మాడ వీధుల్లో ముఖ్యమంత్రి నడుచుకుంటూ వెళ్తున్న సమయంలో భక్తులు ఆయన్ను చూసి ఉత్సాహంగా పలకరించారు. సెక్యూరిటీ ప్రోటోకాల్స్ పక్కన పెట్టి మరీ భక్తుల వద్దకు వెళ్లిన సీఎం, వారితో కరచాలనం చేస్తూ ఫోటోలు దిగారు. ఓ భక్తురాలు తన వద్దనున్న కరుంగళి మాలను సీఎంకు బహుకరించారు. దానిని ముఖ్యమంత్రి అప్యాయంగా స్వీకరించారు. లడ్డూ ప్రసాదం నాణ్యతపై భక్తుల అభిప్రాయాలను సీఎం చంద్రబాబు అడిగి తెలుసుకున్నారు. లడ్డూ ప్రసాదం చాలా బాగుందని భక్తులు సంతప్తి వ్యక్తం చేశారు. దర్శనం మరింత వేగంగా జరిగేలా చూడాలని భక్తులు కోరగా, ముఖ్యమంత్రి సానుకూలంగా స్పందించారు. భక్తుల సౌకర్యార్థం ఇంటిగ్రేటెడ్ కమాండ్ కంట్రోల్ వ్యవస్థను ఇప్పటికే ఏర్పాటు చేశామని, త్వరలోనే ఏఐ టెక్నాలజీ ద్వారా శ్రీవారి దర్శనం మరింత సులభతరం, త్వరితగతిన జరిగేలా చర్యలు తీసుకుంటామని సీఎం హామీ ఇచ్చారు.

## వృద్ధులు, విశ్రాంత ఉద్యోగులే టార్గెట్

ఆ కాల్‌లో మాట్లాడుతుండగా మరో సైబర్ నేరగాడు కాన్ఫరెన్స్‌లోకి వచ్చాడు. తాను సీఐ గౌరవ్ సారథి అని చెప్పాడు. మానవ అక్రమ రవాణా కేసులో రిటైర్డ్ జడ్జి నిందితుడిగా ఉన్నట్లు ఆ రెండో వ్యక్తి చెప్పాడు. ఈ మేరకు సుప్రీంకోర్టు నాన్ బెయిలబుల్ వారెంట్ జారీ చేసినట్లు కూడా చెప్పాడు. అయితే ఈ విషయాన్ని స్నేహితులు, కుటుంబసభ్యులు సహా ఎవరికీ చెప్పొద్దని సైబర్ నేరగాళ్లు హెచ్చరించారు. మానవ అక్రమ రవాణా, మనీలాండరింగ్, దొంగతనం కేసులు ఉన్నాయని బెదిరింపులకు దిగి బ్యాంక్ అకౌంట్ వివరాలను ఇవ్వాలని డిమాండ్ చేశారు. వీడియోకాల్‌లో ఎటూవెళ్లకుండా నిర్బంధించారు. అరెస్ట్ చేస్తారని భయపడిన ఆ రిటైర్డ్ జడ్జి పరువు, ప్రతిష్ఠకు భంగం కలుగుతుందని భయపడి ఫిబ్రవరి 25 నుంచి మార్చి 2 మధ్య వారికి రూ.1.66 కోట్లు బదిలీ చేశారు.

**రూ.7.12 కోట్లు ట్రాన్స్‌ఫర్**

మరో కేసులో హైదరాబాద్ కి చెందిన 81 ఏళ్ల వృద్ధుడికి వాట్సాప్ కాల్ వచ్చింది. మొదట కొరియర్ కంపెనీ ఉద్యోగిగా మాట్లాడారు. వృద్ధుడి పేరుతో డ్రగ్స్ ఉన్న పార్సిల్ విదేశాలకు వెళ్తుందని చెప్పారు. తర్వాత తాము పోలీసులమని చెప్పి వీడియో కాల్‌లో విచారణ ప్రారంభించారు. బాధితుడిని "డిజిటల్ అరెస్ట్" చేశామని చెప్పి మ్యూచువల్ ఫండ్స్, ఎఫ్?డీలు బ్రేక్ చేయించి 7.12 కోట్ల రూపాయలు ట్రాన్స్‌ఫర్ చేయించుకున్నారు. "మీ ఫోన్‌ను ఎవరో వినియోగించి వేరే వారిని ఇబ్బందులకు గురిచేశారు అనే మార్గంలో నేరగాళ్లు వస్తున్నారు. మేము ఇతర రాష్ట్రాలకు చెందిన పోలీసులమని చెబుతూ డిజిటల్ అరెస్టులో ఉన్నారని చెబుతున్నారు. పరువు పోతుందనే విషయాన్ని ఆసరాగా చేసుకుని డిజిటల్ అరెస్టు చేస్తున్నారు"

**డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదు**

డిజిటల్ అరెస్ట్ పేరుతో చేస్తున్న సైబర్ నేరాల్లో డబ్బు పోగొట్టుకున్న వృద్ధులు తీవ్రమైన మానసిక ఒత్తిడిలో ఉంటున్నారని పోలీసులు చెబుతున్నారు. తాను అరెస్ట్ అయినా ఫరవాలేదని బంధువులకు, పిల్లలకు చెబితే వారిని కూడా అరెస్ట్ చేస్తామని చెప్పారని అందుకే ఎవరికీ చెప్పలేదని పోలీసుల ముందు వాపోతున్నారు. ఇలా ఇంట్లో ఎవరికీ చెప్పకుండా బాధితులు తమ జీవితకాలం సంపాదన మొత్తాన్ని నేరగాళ్లకు ముట్టజెబుతున్నారని పోలీసులు చెబుతున్నారు. న్యాయ వ్యవస్థలో అసలు డిజిటల్ అరెస్ట్ అనే పదమే లేదని తెలిపారు.

**అనుమానాస్పద లావాదేవీలు జరిపితే**

సైబర్ సెక్యూరిటీ బ్యూరో బ్యాంక్ అధికారులతో సమావేశమై ఒకేసారి లక్షల రూపాయలు బదిలీ చేయడం ఫిక్స్‌డ్ డిపాజిట్లు క్లోజ్ చేయడం వంటి అనుమానాస్పద లావాదేవీలు జరిపితే తమకు సమాచారం ఇవ్వాలని కోరారు. బాధితుల ఆందోళనలను గుర్తించి ఎందుకు డబ్బు బదిలీ చేస్తున్నారో ఆరా తీయాలని బ్యాంకు అధికారులకు చెప్పినట్లు తెలిపారు.

# చిరస్మరణీయులు పప్పూరు రామాచార్యులు

**అంకుశం న్యూస్అనంతపురం, మార్చి 21 :**అనంతపురం జిల్లాకు చెందిన- విభిన్న రంగాల్లో విశేష సేవలందించిన స్వాతంత్ర్య సమరయోధులు పప్పూరు రామాచార్యులు చిరస్మరణీయులు అని అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్ కొనియాడారు. - పప్పూరు రామాచార్యులు స్మారక కమిటీ కన్వీనర్ హెచ్.నాగలింగయ్య ఆధ్వర్యంలో పప్పూరు రామాచార్యులు 54వ వర్ధంతి సందర్భంగా శనివారం అనంతపురము నగరంలోని స్థానిక జడ్జి బంగ్లా ఎదురుగా ఉన్న విగ్రహానికి అనంతపురము ఎంపీ అంబికా లక్ష్మినారాయణ, ఎమ్మెల్యే దగ్గుపాటి వెంకటేశ్వర ప్రసాద్, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ వడ్డే వెంకట్ నగర ప్రముఖులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.

- ఈ సందర్భంగా అనంతపురం ఎంపీ అంబికా మాట్లాడుతూ స్వాతంత్ర్య పోరాటంలో పాల్గొన్న రాయలసీమ వాసుల్లో అగ్రగణ్యులుగా, సహకార, గ్రంథాలయ ఉద్యమనేతగా, అనంతపురము పురపాలక సంస్థ తొలి చైర్మన్‌గా, శ్రీబాగ్ ఒడంబడిక క్రియాశీలక సభ్యులుగా



పప్పూరు రామాచార్యులు బహుముఖ సేవలందించి అనంత ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. ఆ మహనీయుని స్ఫూర్తితో నేటి తరం అనంత అభివృద్ధికి కృషిచేయాలని పిలుపునిచ్చారు

- ఈ కార్యక్రమంలో పప్పూరు స్మారక కమిటీ సభ్యులు డా॥ ఏ.ఏ. నాగేంద్ర, తోట నాగరాజు, ఎస్.భాస్కర్, జిల్లా గ్రంథాలయ సంస్థ కార్యదర్శి కమ్మన్న, ఎల్.కె.పీ మాజీ అధ్యక్షులు గాజుల వెంకటసుబ్బయ్య, ఎస్.కె.యు మాజీ



రిజిస్ట్రార్ ప్రొ॥ కె.సుధాకర్‌బాబు, పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పెద్దన్న గౌడ్, ఇన్‌టాక్ జిల్లా కన్వీనర్ రామ్ కుమార్, ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా॥ పద్మశ్రీ, ఎన్జీఓ జిల్లా అధ్యక్షులు మాధవ, మహాబోధి కృష్ణమూర్తి, ఎ.ఓబుళపతి, టి.వి.రెడ్డి, చంద్రశేఖర శాస్త్రి, డా॥ అంకె రామలింగమయ్య, పూలశెట్టి చలపతి, పుట్లూరు లక్ష్మన్న, శంకర కుళ్ళాయప్ప, రామశేషయ్య , మధురశ్రీ తదితరులు పాల్గొన్నారు.

# రంజాన్ కు పటిష్ట భద్రతా చర్యలు

- జిల్లా ఎస్పీ పి.జగదీష్

.. ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తు

**అంకుశం క్రైమ్ న్యూస్ అనంతపురం మార్చి 21:** అనంతపురం జిల్లాలోని అన్ని నియోజకవర్గాలలోరంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకుని జిల్లాలో పటిష్ట భద్రతా చర్యలు చేపట్టామని. జిల్లా ఎస్పీ పి.జగదీష్ తెలిపారు జిల్లాలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలకు తావుండకుండా జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రధాన మసీదులు, మదరసాలు, ఈద్గాల వద్ద కట్టుదిట్టమైన బందోబస్తు నిర్వహించారు. సున్నిత ప్రదేశాల్లో ప్రత్యేక నిఘా ఉంచారు. బీట్లు, పెట్రోలింగ్ ముమ్మరం చేయాలని పోలీసు అధికారులకు ఆదేశించామని జిల్లా ఎస్పీ జగదీష్ తెలిపారు రంజాన్ పండుగ సందర్భంగా సామాజిక మాధ్యమాలపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. వాట్సాప్, ట్విట్టర్, ఫేస్‌బుక్, ఇన్‌స్టాగ్రామ్‌తో సహా ఏదైనా సోషల్ మీడియా ప్లాట్‌ఫామ్‌లో ఏవైనా అభ్యంతరకరమైన పోస్ట్ షేర్ చేస్తే చర్యలు తీసుకోవాలని ఎస్పీ జగదీష్ అన్నారు జిల్లాలో సామాజిక మాధ్యమాల గ్రూపులలో వచ్చే సందేశాలు, దృశ్యాలపై ప్రత్యేక నిఘా ఉంచారు. సైబర్ విభాగం పోలీసులు 24ఐ7 ఆయా గ్రూపులను పర్యవేక్షిస్తున్నారు. పండుగ సందర్భంగా ప్రజల రద్దీ ఎక్కువగా





ఉండే ప్రాంతాల్లో ట్రాఫిక్ నియంత్రణకు పటిష్టమైన చర్యలు చేపట్టారు. ప్రజలకు అసౌకర్యం కలగకుండా ట్రాఫిక్‌ను సులభతరం చేశారు.

# అల్లాహ్ దయ ప్రతి ముస్లిం పై ఉండాలి

- ఈద్గా మైదానంలో జరిగిన ప్రార్థనల్లో పాల్గొన్న ఎమ్మెల్యే, ఎంపీ

**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 21:** అల్లాహ్ దయతో ప్రతి ముస్లిం కుటుంబం సంతోషంగా ఉండాలని.. అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ సందర్భంగా అశోక్ నగర్ లోని ఈద్గా మైదానంలో నిర్వహించిన ప్రార్థనల్లో ఎమ్మెల్యే దగ్గుపాటి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ అంబికా లక్ష్మీనారాయణతో పాటు పలువురు టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. మత పెద్దలతో కలిసి ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించారు. ముస్లిం సోదరులను ఆలింగనం చేసుకొని రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ మాట్లాడుతూ 2024లో చంద్రబాబు ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత.. ముస్లిం, మైనార్టీల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారన్నారు. గతంలో పెండింగ్ లో ఉన్న 90 కోట్ల రూపాయల మేర ఇమామ్, మౌజన్లకు వేతనాలను చెల్లించాలన్నారు. ఇప్పుడు తాజాగా మరో 45 కోట్ల రూపాయలను విడుదల చేశారన్నారు. మసీదుల్లో మౌళిక వసతులు కూడా కల్పించినట్లు తెలిపారు. ముస్లింల పక్షపాతిగా మొదటి నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు



పనిచేస్తున్నారని అన్నారు. గత ఐదేళ్లలో జగన్మోహన్ రెడ్డి ముస్లింలకు చేసింది ఏమీ లేదని విమర్శలు చేశారు. పది కోట్ల రూపాయలతో అమరావతిలో హజ్ హౌస్ నిర్మాణం చేపడితే.. ఒక ఇటుక వేయలేదని అన్నారు. అలాగే అమరావతితో పాటు కడపలో కూడా హజ్ హౌస్ ల నిర్మాణాలను పూర్తి చేస్తామని ఎమ్మెల్యే చెప్పారు. దుల్హన్ పథకాన్ని హజ్ యాత్రకు ఆర్థిక సాయం వంటి వాటితో పాటు బడ్జెట్లో 6090 కోట్ల రూపాయలు ముస్లిం మైనార్టీలకు కేటాయించారన్నారు. తల్లికి వందనం కింద ఎంతమంది పిల్లలు ఉన్నా చదివించే విధంగా 15వేల రూపాయలు ఆర్థిక సాయం చేస్తున్నారని.. ఈ పథకం వల్ల ముస్లిం మైనార్టీ కుటుంబాల్లో అందరు పిల్లలు



చదువుకుంటున్నారన్నారు. వారు ఆర్థికంగా, సామాజికంగా ఎదగడమే ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే దగ్గుపాటి అన్నారు. మరోవైపు ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ ధర్మాన్ని కాపాడుకుంటూ.. త్యాగాన్ని పంచుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా ఈ పండుగ జరుపుకుంటున్నారన్నారు. అందరూ బాగుండాలని వేలాది ముస్లిం సోదరులతో కలిసి ప్రార్థనలు చేయడం చాలా ఆనందంగా ఉందన్నారు. మతసామరస్యాన్ని చాటే విధంగా అనంతపురం నగరంలో రంజాన్ పండుగ జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో షకీల్ షఫీ మూతవల్లి రాష్ట్ర అధ్యక్షులు లాయర్ ఇసాక్ రహమత్ తదితరులు పాల్గొన్నారు

## కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్ ఆధ్వర్యంలో చేనేత డిజైనర్ జాజురె నాగరాజుకు సన్మానశీ !

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 21:** చేనేత నందు ఎన్నో అద్భుతాలను సృష్టించి మన చేనేత పరిశ్రమకు ప్రపంచవ్యాప్తంగా ఎంతో గుర్తింపు తెస్తున్న





ధర్మవరమునకు చెందిన జాతీయ అవార్డు గ్రహీత జాజురే నాగరాజుకు పెద్దలు పూజ్యులు గౌరవనీయులు కదిరి శాసనసభ్యులు కందికుంట వెంకట ప్రసాద్ ఎంతో ఘనంగా సన్మానించారు. కదిరి ఎమ్మెల్యేకందికుంట వెంకట ప్రసాద్ మాట్లాడుతూ గతంలో ఎన్నో పురస్కారాలు అందుకుని చేనేతనందు కొత్త కొత్త డిజైన్లను సృష్టించి, ఒక చేనేత మగ్గమును చైనా దేశం కు తీసుకెళ్లి అక్కడ పట్టు చీరలను తయారు చేసే విధానం చైనా వాసులకు వివరించి మన దేశశీ పేరు ప్రఖ్యాతి ముఖ్యంగా ధర్మవరానికి సంబంధించిన పట్టుచీరను గురించి చైనా వాసులకు వివరించి మన దేశశీ పేరు ప్రతిష్టలను ప్రపంచవ్యాప్తంగా ఉన్నత స్థానంలో నిలుపుతున్నారు జూజారు నాగరాజు కృషి పట్ల ఎమ్మెల్యే ఈ సందర్భంగా అభినందనలు తెలియజేయడం జరిగింది. మరియు ఈ కార్యక్రమంలో పాల్గొన్న వారు బిసి ఉద్యోగుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చింతా నాగరాజు ,చేనేత నాయకులు పరిసే సుధాకర్, మాజీ కౌన్సిలర్ బండారు రామాంజనేయులు, లక్ష్మీనారాయణ మొదలగువారు పాల్గొన్నారు.

## సేవాగుణంలోనే ఆమె జ్ఞాపకం..
# ఆశ్రమ పిల్లలకు అన్నదానం






**రాప్తాడు అంకుశం న్యూస్ మార్చి 21:** మండల కేంద్రానికి చెందిన సాకే కృష్ణమూర్తి, కమలమ్మల కుమార్తె బుడగల ఉమాదేవి ప్రథమ వర్ధంతిని పురస్కరించుకుని ఆమె కుటుంబ సభ్యులు సేవా దృక్పథాన్ని చాటుకున్నారు. ఏడాది క్రితం స్వర్గస్తురాలైన ఉమాదేవి జ్ఞాపకార్థం, వారి కుటుంబ సభ్యులు నార్పల మండల కేంద్రం సమీపంలోని సత్యసాయి ఆశ్రమంలో ఉంటున్న చిన్నారులకు ఒకరోజు అన్న వితరణ (అన్నదానం) కోసం రూ. 4,000 నగదును దివంగత ఉమాదేవి భర్త, రాప్తాడు జర్నలిస్ట్ బుడగల శ్రీనివాసులు, కుమారుడు అక్షయ్ సాగర్, కుమార్తె నిత్యశ్రీలు ఆశ్రమ నిర్వాహకులకు ఆర్థిక సాయంగా అందజేశారు. ఈ సందర్భంగా నిరుపేదలకు, అనాథ పిల్లలకు అండగా నిలవడమే ఉమాదేవికి ఇచ్చే నిజమైన నివాళి అని ఈ సందర్భంగా వారు పేర్కొన్నారు. ఆడంబరాలకు పోకుండా ఆమె స్మృతిలో ఇటువంటి సేవా కార్యక్రమాలు నిర్వహించడం పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు. తోటి వారికి సాయం చేయడంలో ఉమాదేవి ఎప్పుడూ ముందుండేవారని, ఆమె ఆశయాలకు అనుగుణంగానే ఈ కార్యక్రమం చేపట్టినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు సాకే రాజశేఖర్, తలారి కుమారి, కళావతి, హర్ష, లోహిత్ రాజ్ తదితరులు పాల్గొన్నారు.

## టీటీడీకి రూ.10 లక్షలు విరాళం

**అంకుశం న్యూస్ తిరుమల మార్చి 21:** జేఎంసీ ట్రస్టు చైర్మన్, తిరుపతి ఎమ్మెల్యే శ్రీ అరణి శ్రీనివాసులు టీటీడీ శ్రీ వేంకటేశ్వర ప్రాణదాన ట్రస్టుకు శనివారం రూ.10 లక్షలు విరాళంగా అందించారు. ఈ మేరకు శ్రీవారి దర్శనార్థం తిరుమలకు విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ నారా చంద్రబాబు నాయుడుకు ఆలయంలోని రంగ నాయకుల మండపంలో విరాళం డీడీని అందజేశారు. ఈ సందర్భంగా అరణి శ్రీనివాసులును ముఖ్యమంత్రి వర్యులు అభినందించారు.



## తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి హనుమంతరాయ చౌదరి విశేష కృషి

- పెద్దాయనకు ఘన నివాళులు అర్పించిన ప్రభుత్వ విప్ కాలువ, ఎమ్మెల్యే అమిలినేని, టీడీపీ నాయకులు





**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం మార్చి 21 :**అనంతపురం జిల్లాలో కష్టకాలంలో తెలుగుదేశం పార్టీ అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేసిన వ్యక్తి హనుమంతరాయ చౌదరి అని ఆయన పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ గుర్తుంటాయని ప్రభుత్వ విప్ రాయదుర్గం శాసనసభ్యులు కాల్వ శ్రీనివాస్ అన్నారు. కళ్యాణదుర్గం నియోజకవర్గంలో పెద్దాయనగా పిలిచే నాయకుడు, వార్డు మెంబర్ నుంచి రాష్ట్ర స్థాయి పదవి చేపట్టి తనకంటూ ఓ ప్రత్యేక స్థానం సంపాదించిన నేత మాజీ ఎమ్మెల్యే, తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు మరణం జిల్లా పార్టీకి, కళ్యాణదుర్గం నియోజకవర్గానికి తీరని లోటని ఎమ్మెల్యేలు అమిలినేని సురేంద్ర బాబు, కాలువ శ్రీనివాసులు పేర్కొన్నారు..గత 60 రోజులుగా అనారోగ్యంతో ప్రయివేట్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు ఈ తెల్లవారుజామున తుదిశ్వాస విడిచారన్నా విషయం తెలుసుకున్న రాయదుర్గం ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ కాలువ శ్రీనివాసులు, కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్ర బాబు గారు, స్థానిక టీడీపీ నాయకులతో కలసి ఉన్నం స్వగ్రామం యర్రంపల్లి గ్రామంలో వారి నివాసంలో పెద్దాయనకు పార్టీకి చేసిన సేవలకు గుర్తుగా తెలుగుదేశం పార్టీ జెండాను కప్పి పూలమాలలు వేసి ఘన నివాళి అర్పించారు..అనంతరం కుటుంబ సభ్యులు వారి సతీమణి లక్ష్మీదేవి, కుమారుడు మారుతి చౌదరిలను పరమార్శించి వారికి మనోధైర్యం కల్పించారు..

## పరిటాల రవీంద్ర సాగునీటి కాలువ పనుల్ని వేగవంతం చేయండి

- రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత
- కాలువ పనులను పరిశీలించిన ఎమ్మెల్యే సునీత





**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 21:** జీడిపల్లి రిజర్వాయర్ నుంచి అప్పర్ పెన్నార్ (పేరూరు) ప్రాజెక్టుకు సాగునీరందించే పరిటాల రవీంద్ర సాగునీటి పథకం కాలువ పనులను వేగవంతం చేయాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. నియోజకవర్గంలో పలు చోట్ల జరుగుతున్న పనులను ఆమె స్వయంగా పరిశీలించారు. కనగానపల్లి మండలం శివపురం పంచాయతీ మరియు రామగిరి మండలం పేరూరు పంచాయతీల పరిధిలో పనులను ఆమె చూశారు. పనులు ఎంత వరకు వచ్చాయి.. ఎక్కడైనా ఇబ్బందులు ఉన్నాయా.. ఎప్పటి లోగా పూర్తి చేస్తారు వంటి అంశాల గురించి తెలుసుకున్నారు. అనుకున్న లక్ష్యం మేరకు పనులు పూర్తి చేయాలన్నారు. రైతులు కూడా సహకరించాలని.. ఎక్కడైనా ఇబ్బందులు ఉంటే తన దృష్టికి తీసుకుని రావాలని ఆమె సూచించారు. మరోవైపు ఉపాధి హామీ నిధులతో చేపట్టిన పనులపై కూడా ఆమె ఫోకస్ పెట్టారు. పేరూరు - భానుకోట ప్రధాన రహదారి నుంచి శివపురం కొట్టాల గ్రామంలోకి వెళ్లే రోడ్డు నిర్మాణ పనులు జరుగుతుండగా.. వాటిని ఎమ్మెల్యే సునీత పరిశీలించారు. 90 లక్షల రూపాయలు ఉపాధి హామీ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డును స్థానిక నాయకులతో కలసి పరిశీలించారు. రోడ్డు నిర్మాణాల్లో నాణ్యత ఉండాలని సూచించారు. మండల పరిధిలో జరుగుతున్న పనులు వేగవంతం చేయాలని ఆమె కాంట్రాక్టర్లను ఆదేశించారు...

## ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతికి సంతాపం

- మాజీ మంత్రి రఘువీరారెడ్డి అనంత వెంకటరామిరెడ్డి తదితరులు





**అంకుశం న్యూస్ కళ్యాణ్ దుర్గం, మార్చి 21 :** అనంతపురం జిల్లా లోని కళ్యాణదుర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి మృతికి వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అనంతపురం జిల్లా అధ్యక్షులు అనంత వెంకటరామిరెడ్డి మాజీ మంత్రి నీలకంఠాపురం రఘువీరారెడ్డిసంతాపం తెలియజేశారు. శనివారం కళ్యాణదుర్గం మండలం యర్రంపల్లిలో అనంతతో పాటు మాజీ మంత్రి ఎన్.రఘువీరారెడ్డి, వైసీపీ కళ్యాణదుర్గం నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్య, మడకశిర మాజీ ఎమ్మెల్యే సుధాకర్, పీసీసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు కేటీ శ్రీధర్, వైయస్సార్ సీపీ రాష్ట్ర కార్యదర్శి బోయ తిప్పేస్వామి, మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ రఘునాథ్ రెడ్డి, లతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వైయస్సార్ సీపీ నాయకులు ఉన్నం హనుమంతరాయ చౌదరి పార్థివదేహంపై పుష్పగుచ్చాలు ఉంచి నివాళి అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. అనంతపురం జిల్లా రాజకీయాల్లో తనకంటూ ఒక ప్రత్యేక స్థానాన్ని ఏర్పాటు చేసుకున్న ఉన్నం హనుమంతరాయ చౌదరి మరణం బాధాకరమని అనంత వెంకటరామిరెడ్డి తెలిపారు. నిబద్ధతతో ప్రజల కోసం పనిచేసిన నాయకుడు ఉన్నం అని కొనియాడారు.

## టీడీపీ సీనియర్ నేతకు ఘనంగా నివాళులు

**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 21:** అనంతపురం జిల్లా, కళ్యాణదుర్గం నియోజకవర్గం మాజీ ఎమ్మెల్యే ఉన్నం హనుమంతరాయ చౌదరి గారి మరణం పట్ల ధర్మవరం మాజీ ఎమ్మెల్యే గోనుగుంట్ల సూర్యనారాయణ గారు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఉన్నం హనుమంతరావు చౌదరి గారి భౌతికయానికి పుష్పగుచ్ఛం ఉంచి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ఉన్నం హనుమంతరాయ చౌదరి గారు ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన వ్యక్తి అంకితభావ నాయకుడని కొనియాడారు. ఆయన మరణం ఈ ప్రాంతానికి తీరని లోటని పేర్కొన్నారు. అతని ఆత్మకు శాంతి చేకూరాలని దేవుని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.



## ఈ నెల 23 నుండి 29 వరకు ఇండ్ల జాబితా ఇండ్ల గణన శిక్షణా తరగతులు :డిఆర్ఓ మాలోల.....




**అంకుశం న్యూస్‌అనంతపురం, మార్చి 21:** ఈనెల 23 నుండి 29 వరకు ఆర్ట్స్ కళాశాలలోని కామర్స్ కాన్ఫరెన్స్ హాల్ మరియు ఫిజిక్స్ కాన్ఫరెన్స్ హాల్ లో మొదటి దశ జనాభా గణన ప్రక్రియపై క్షేత్రస్థాయి శిక్షకులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేయనున్నట్లు డిఆర్ఓ మాలోల ఒక పత్రికా ప్రకటన ద్వారా తెలిపారు. ఇదివరకే ఎంపిక చేసిన 82 మంది క్షేత్రస్థాయి శిక్షకులను 3 బ్యాచ్ లుగా విభజించి ప్రత్యేక అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ శిక్షణలో మొదటి దశ జనాభా గణనలో భాగంగా ఇండ్ల జాబితా మరియు ఇండ్ల గణన ప్రక్రియను హెచ్.ఎల్.ఓ యాప్ నందు నమోదు చేయు విధానమును వివరించడం జరుగుతుందని తెలిపారు. నిష్ణాతులైన శిక్షకుల ద్వారా ఏర్పాటు చేసిన ఈ తరగతులలో క్షేత్రస్థాయి శిక్షకులు షెడ్యూల్ ప్రకారం విధులకు తప్పనిసరిగా హాజరై శిక్షణా తరగతులను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

## హిందూ ముస్లింల కలయిక చిహ్నామే రంజాన్

- సిపిఎం ఆధ్వర్యంలో మజ్జిగ ,తాగునీరు పంపిణీ






**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 21:**అనంతపురం జిల్లా అనంతపురం నగరంలో పవిత్ర రంజాన్ పండుగ హిందూ, ముస్లింల కలయికకు చిహ్నంగా నిలిచిందని సిపిఎం నగర కార్యదర్శి వి .రామిరెడ్డి అన్నారు. శనివారం రంజాన్ పండుగ సందర్భంగా ముస్లింలు మసీదుల వద్ద ప్రార్థనలు చేశారు. స్థానిక హెచ్ ఎల్ సి కెనాల్ వద్ద ఉన్న సిపిఎం స్థూపం వద్ద మసీదులో ప్రార్థన నిర్వహించిన ముస్లింలకు సిపిఎం నగర కమిటీ ఆధ్వర్యంలో మజ్జిగ ,చల్లటి తాగునీరును పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సిపిఎం నగర కార్యదర్శి రామిరెడ్డి మాట్లాడుతూ హిందూ, ముస్లింలు స్నేహభావంతో మెలుగుతారని తెలిపారు. ఈ సందర్భంగా ముస్లింలకు ఆలింగణం చేసుకొని రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. సిపిఎం ఆధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహించే కార్యక్రమంలో భాగంగా తాగునీరు మజ్జిగ పంపిణీ ఏర్పాట్లు నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ నగర కార్యదర్శి వర్గ సభ్యులు వెంకటనారాయణ, ప్రకాష్, వలి నగర కమిటీ సభ్యులు రాజు, వెంకట, గఫూర్ ఇందిరా గాంధీ నగర్ శాఖ కార్యదర్శి అంజి ,చాంద్ ,50 వ డివిజన్ శాఖ కార్యదర్శి ఫక్రు, మహేష్ రామంజి ,పాల్, జగన్ రంగా, సాయి, రాజు, నాగేంద్ర, మహేంద్ర, తిప్పయ్య తదితరులు పాల్గొన్నారు.

## ధర్మవరం లో ఘనంగా రంజాన్ వేడుకలు.

ఈద్గా మైదానములో ప్రత్యేక ప్రార్థనలు.



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 21:** పట్టణంలోని ఈద్గా మైదానంలో ముస్లిం సోదరులు వేలాదిమంది చేరుకొని రంజాన్ పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా మత పెద్దలు మాట్లాడుతూ నిబద్ధతో నెలరోజుల పాటు ఉపవాస దీక్షలు చేస్తూ నియమ నిష్ఠలతో గడపడం ఆ దేవుని యొక్క ఆదేశం అని తెలిపారు. సహనము, త్యాగం, దయ, జాది లాంటి సేవా గుణాలను ప్రతి ఒక్కరూ అలవర్చుకోవాలని తెలిపారు. తదుపరి మత పెద్దలు, ముత్తువల్లీలు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. పట్టణంలోని వివిధ మసీదుల ముత్వల్లీలు పాల్గొని రంజాన్ పండుగ యొక్క విశిష్టతను, ప్రాధాన్యతను తెలియజేశారు. తదుపరి ముస్లిం సోదరులు ఒకరినొకరు రంజాన్ శుభాకాంక్షలు తెలుపుకుంటూ వారి వారి కుటుంబాలలో పండుగను నిర్వహించుకున్నారు. ఈద్గా మైదానంలో డిఎస్పి నర్సింగప్ప ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు కూడా ఏర్పాటు చేస్తూ ముందస్తు జాగ్రత్తగా చర్యలు తీసుకున్నారు. ఎక్కడా ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అక్కడక్కడ పోలీస్ పహారీ కూడా ఏర్పాటు చేశారు. కులాలకు అతీతంగా హిందువులు కూడా ముస్లిం సోదరులకు రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తదుపరి పాయ పార్టీల నాయకులు కూడా తమ తమ పార్టీలలో గల ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు. కొన్నిచోట్ల వస్త్ర పంపిణీ ను పండుగ సందర్భంగా పేద ముస్లింలకు పంపిణీ చేశారు.

## వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ప్రధాన అర్చకులకు దారపనేని వస్త్రధారణ వితరణ



**కనిగిరి మార్చి 21 అంకుశం న్యూస్:** నెల్లూరు జిల్లాలో ప్రసిద్ధి చెందిన శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానంలో ని ప్రధాన అర్చకులకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దారపనేని చంద్రశేఖర్ పట్టు బట్టలను బహుకరించారు. ఈ సందర్భంగా దారపనేని మాట్లాడుతూ దేవస్థానానికి వచ్చిన భక్తులకు భగవంతునికి అభిషేకం, పూజలు, గోత్రనామాలతో , వేదమంత్రాలతో భక్తులను దైవ సంకల్పం ద్వారా పాప విమోచనం గావించి పుణ్యఫలాలను భక్తులకు అందిస్తున్న వేద పండితులు, ప్రధాన అర్చకులను ఆదుకోవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని పేర్కొన్నారు. దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ దారపనేని చంద్రశేఖర్ ను అభినందించారు. ఈ కార్యక్రమంలో దేవస్థాన కమిటీ గౌరవ అధ్యక్షులు పెండ్యాల సూర్యనారాయణ, మోపాడు గ్రామ టిడిపి అధ్యక్షులు మోరు బోయిన గిడ్డయ్య యాదవ్, మిరియం సుబ్బరాయుడు, పామూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ గుత్తి రమణయ్య, గద్దె శేషు తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి పట్టాల కోసం మోసగాళ్ల మాటలు నమ్మి మోసపోవద్దు

- నియోజకవర్గంలో ఎక్కడైనా అక్రమంగా గుడిసెలు వేస్తే తొలగింపులు తప్పవు
- ప్రజలకు ఎమ్మెల్యే పరిటాల సునీత
- నా పేరు చెప్పినా, పార్టీ పేరు వాడినా చర్యలు తప్పవని హెచ్చరిక



**అంకుశం న్యూస్ అనంతపురం మార్చి 21:** రాప్తాడు నియోజకవర్గంలో ఇంటి పట్టాల పేరుతో ఎవరైనా వసూళ్లకు పాల్పడితే చర్యలు తప్పవని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత హెచ్చరించారు. గత కొన్ని రోజులుగా ఉప్పరపల్లి, కురుగుంట, సోములదొడ్డి, కక్కలపల్లి ప్రాంతాల్లో వంకల భూముల్లో గుడిసెలు వేయడం, కొన్ని వివాదస్పద స్థలాల్లో ఇంటి పట్టాలు ఇస్తామంటూ డబ్బులు వసూళ్లు చేస్తున్నారన్న వార్తల మీద ఆమె తీవ్రంగా స్పందించారు. వంకలు, ఇతర ప్రభుత్వ, వివాదాస్పద భూముల్లో ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని కొందరు వ్యక్తులు మోసాలకు పాల్పడుతున్నట్టు తన దృష్టికి వచ్చిందన్నారు. గతంలో ఈ ప్రాంతంలో వంకలు ఇతర ప్రాంతాల్లో ఎలాంటి అనుమతులు లేకుండా నిర్మాణాలు చేసుకున్న వారి పరిస్థితి ఏంటన్నది భారీ వర్షాలు వచ్చిన సమయంలో చూశామన్నారు. ఇప్పటికే నిర్మించుకున్న వాటిని కూడా తొలగించే విధంగా అధికారులు చర్యలు తీసుకుంటున్నారన్నారు. అలాగే వంకల భూములు ఎక్కడ ఏంటి అన్నది రెవెన్యూ అధికారులు స్పష్టంగా హెచ్చరికల బోర్డులు కూడా ఏర్పాటు చేశారన్నారు. వీటిని ప్రజలు జాగ్రత్తగా గమనించాలన్నారు. గతంలో కొందరు వ్యక్తులు తమ స్వార్థం కోసం, డబ్బు కోసం చేసిన నిర్వాకం వలనే ఇదంతా జరుగుతోందన్నారు. ఇప్పుడు కూడా కొందరు వ్యక్తులు అలాంటివి చేస్తున్నారన్నారు. అమాయక ప్రజలను టార్గెట్ చేసుకుంటూ ఇళ్ల పట్టాలు ఇప్పిస్తామని కొందరు పార్టీల పేర్లు, కుల సంఘాల పేర్లతో చాలామణి అవుతున్నారన్నారు. ఇలాంటి వారిపై చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇలాంటివి ఎవరికి ఎదురైనా తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ఇళ్ల స్థలాలు లేని ప్రతి ఒక్కరికి ఇంటి పట్టాలు అందజేస్తామని.. ఎవరూ ఇలాంటి వాటిని నమ్మి మోసపోవద్దని ఎమ్మెల్యే సునీత సూచించారు....

# తోలుబొమ్మల కళాకారిణిని సన్మానించిన ఎమ్మెల్యే పరిటాల సునీత

- సీఎం చంద్రబాబు చేతుల మీదుగా ఉగాది అవార్డు అందుకున్న శివమ్మ
- వెంకటాపురంలో ఎమ్మెల్యే సునీతతో మర్యాదపూర్వక భేటీ
- క్యాంప్ కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించిన ఎమ్మెల్యే



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 21:** ధర్మవరం మండలం నిమ్మలకుంటకు చెందిన తోలుబొమ్మల కళాకారిణి శివమ్మను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఘనంగా సన్మానించారు. ఉగాది సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబు చేతుల మీదుగా శివమ్మకు కళారత్న (హంస) అవార్డు 2026 అందుకున్నారు. 50వేల నగదు, మొమెంటో, సర్టిఫికెట్ అందజేశారు. ఈ నేపథ్యంలో ఆమె శనివారం తన కుటుంబ సభ్యులతో పాటు రామగిరి మండలం వెంకటాపురంలో ఎమ్మెల్యే పరిటాల సునీతను కలిశారు. అవార్డు అందుకున్న నేపథ్యంలో ఆమెను ఎమ్మెల్యే సునీత ప్రత్యేకంగా అభినందించారు. నేటి ఆధునిక యుగంలో తోలుబొమ్మల కళ అంతరిపోతున్న తరుణంలో నిమ్మల కుంట వాసులు ఆ కళకు జీవం పోస్తున్నారన్నారు. ఇప్పటికే రాష్ట్ర, జాతీయ స్థాయిలో అవార్డులు అందుకోవడం సంతోషంగా ఉందన్నారు. తనకు కూడా తోలుబొమ్మలాట అంటే చాలా ఇష్టమని సునీత అన్నారు. ఈ కళను ప్రోత్సహించేందుకు తమ వంతు సహకారం అందిస్తామని తెలిపారు. మరోవైపు శనివారం తన క్యాంప్ కార్యాలయంలో ఎమ్మెల్యే సునీత ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు. వివిధ సమస్యలపై వచ్చిన ప్రజలు, రైతులు, నాయకులు, కార్యకర్తల నుంచి అర్జీలు స్వీకరించారు. వీటి పరిష్కారం కోసం ఇచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు పంపి పరిశీలించాలన్నారు. కొన్ని సమస్యలకు తక్షణమే పరిష్కారం చూపించాలని ఆదేశించారు...

# అనుదీప్ హత్య పై విచారణ జరపాలి హంతకులను అరెస్ట్ చేయాలి

- కుట్ర దారులపై క్రిమినల్ చర్యలు తీసుకోవాలి
- రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్దన్




**అంకుశం ప్రతినిధివిజయవాడ మార్చి 21:** అంబటి అనుదీప్ హత్య పై పూర్తిస్థాయి విచారణ జరపాలని డిమాండ్ చేసిన రాష్ట్ర కాపు జే ఏ సీ అధ్యక్షులు చందు జనార్ధన్.శనివారం విజయవాడ లో ఆయన కాపు జే ఏ సి కార్యాలయం లో మాట్లాడుతు నూజివీడు నియోజక వర్గం లో చా ట్రాయ్ లో కాపు కుటుంబ సభ్యుడైన అంబటి అనుదీప్ మరణం హత్యేనని మండలం అంతా ఘోషిస్తువుంటే స్థానిక స్టేషన్ అధికారులు చోద్యం చూస్తున్నారని చందు జనార్దన్ ఆరోపించారు.ఈరోజు చట్రాయ్ లో అనుదీప్ యొక్క దశదినకర్మ ను కుటుంబం నిర్వహించిందని అంబటి అనుదీప్ కి సంతాపం తెలుపుతూ వారి కుటుంబానికి కాపు జే ఏ సి పక్షాన సానుభూతిని తెలియ చేశారు. అనుదీప్ ది హత్యేనని చా ట్రాయ్ పోలీస్టేషన్ లో తండ్రి అంబటి గోపాలరావు ఫిర్యాదు చేశారు.కానీ స్టేషన్ అధికారులు చర్యలు తీసుకోలేదు అనుదీప్ హత్యపై మండల నాయకత్వం,మరియు జనసేన నాయకులు జగన్ రాష్ట్ర కాపు జే ఏ సి నాయకత్వం సంఘటన పై వివరించగా బుధవారం వెంటనే 3 గంటలకు అనుదీప్ నివాసానికి వెళ్లడం జరిగింది.కాపు కుటుంబ సభ్యులు మండల నాయకత్వం 300 మంది రావడం వారందరి ఆవేదన వినడం సమావేశం జరపడం జరిగింది

అనుదీప్ తండ్రి మాట్లాడుతూ తన కుమారుడిని హతమార్చారని,పోలీస్ యంత్రాంగం పూర్తిగా నేరస్తులకు వంత పాడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.అదే బాటలో అక్కడ ఉన్న అందరూ స్పష్టం చేయడం జరిగింది. అనుదీప్ హత్య పై సమగ్ర దర్యాప్తు చేయాలి దోషులను కఠినంగా శిక్షించాలి. నేరస్తులకు వంత పాడిన స్టేషన్ అధికారులపై చర్యలు తీసుకోవాలి కుట్రలో భాగస్తులను అరెస్ట్ చేయాలని రాష్ట్ర కాపు జే ఏ సి అధ్యక్షులు చందు జనార్ధన్ నేడు డిమాండ్ చేశారు. జిల్లా ఉన్నతాధికారులు ఈ అంశాలపై వెంటనే చర్యలు తీసుకొపోతే రాష్ట్ర కాపు జే ఏ సి చా ట్రాయ్ లో నిరవధిక నిరసన కార్యక్రమం చేపడుతుందని ప్రకటించారు

## మోహినీ అలంకారంలో కోదండరాముడు --

ఆధ్యాత్మిక ఆనందంలో మునిగిన భక్తులు



**అంకుశం న్యూస్ తిరుపతి మార్చి 21:** తిరుపతి శ్రీ కోదండరామస్వామి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఐదో రోజు శనివారం ఉదయం మోహినీ అవతారంలో శ్రీరామచంద్రుడు పల్లకీలో ఊరేగుతూ భక్తులకు కనువిందు చేశారు.ఉదయం 8 గంటలకు ఆలయ నాలుగు మాడ వీధుల్లో ఈ ఉత్సవం జరిగింది. భక్తులు అడుగడుగునా కర్పూరహారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు. మోహిని అలంకారంలో స్వామివారు తనకు భక్తులు కానివారు ఆ మాయాధీసులు కాక తప్పదనీ, తనకు ప్రసన్నులైనవారు మాయను సులభంగా దాటగలరనీ ఈ మోహినీ రూపంలో ప్రకటిస్తున్నారు. తరువాత ఉదయం 9.30 గంటలకు గరుడ పాదుకల ఊరేగింపు ఆలయ నాలుగు మాడ వీధులలో ఘనంగా జరిగింది. ఉదయం 10.30 నుండి 11.30 గంటల వరకు స్నపన తిరుమంజనం వేడుకగా నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, చందనం, కొబ్బరి నీళ్లతో సీతాలక్ష్మణ సమేత శ్రీ కోదండరాములవారి ఉత్సవమూర్తులకు అభిషేకం చేశారు. రాత్రి 7 నుండి 11 గంటల వరకు గరుడసేవ అత్యంత వేడుకగా జరగనుంది. వాహనసేవలో తిరుమల శ్రీశ్రీశ్రీ చిన్న జీయర్‌స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి నాగరత్న, టెంపుల్ ఇన్‌స్పెక్టర్ సురేష్, ఆలయ అర్చకులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికైన కె.హెచ్. ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థి సాకే నరహరి



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 21:** ధర్మవరశీ పట్టణ కె.హెచ్.ప్రభుత్వ డిగ్రీ కళాశాల బి.కామ్ (సి.ఎ) రెండవ సంవత్సరం విద్యార్థి సాకే నరహరి, ఎన్ ఎస్ ఎస్. జాతీయ సమైక్యత శిబిరానికి ఎంపికయ్యారని కళాశాల ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి తెలిపారు. మార్చి 23 వ తేదీ నుండి 29 వరకు కర్ణాటక రాష్ట్రంలోని మైసూరు యూనివర్సిటీలో నిర్వహించనున్న జాతీయ సమగ్రత శిబిరంలో సాకే నరహరి పాల్గొనున్నారు.ఆంధ్రప్రదేశ్ నుంచి 10 మంది తో కూడిన వాలంటీర్ల బృందం బయలు దేరుతుందని, అందులో తమ కళాశాల విద్యార్థి కూడా ఉండడం గర్వకారణమని ప్రిన్సిపాల్ డా.కె.ప్రభాకర్ రెడ్డి ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఏడు రోజులపాటు కొనసాగే ఈ సమైక్యత శిబిరంలో భారతీయ ఆచార సంప్రదాయాలు, విశ్వాసాలు, కళలు అదే విధంగా మన రాష్ట్ర (ఆంధ్రప్రదేశ్ )ఆచార సంప్రదాయాలు, సాహిత్య, సాంస్కృతిక జీవన వైభవం, వారసత్వం , కట్టడాలు , జానపద విజ్ఞానం మొదలైన అంశాలతో కూడిన భారతీయ, రాష్ట్రీయ వారసత్వ సంపద యువత విజ్ఞానాభివృద్ధికి దోహద పడే రీతిలో ఉండే కార్యక్రమాలలో పాల్గొనున్నారని తెలిపారు. డాక్టర్ బి. గోపాల్ నాయక్, ఎం.ఎస్.ఎస్. ప్రోగ్రామ్ అధికారి మాట్లాడుతూ ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రం నుండి మా కళాశాలకు ఎన్.ఐ.సి.క్యాంప్ రావటం, మా విద్యార్థిని ఎన్నిక కావడం చాలా సంతోషంగా ఉందని ఎస్.కె.యూనివర్సిటి, ఎన్.ఎస్.ఎస్. అధికారులకు కృతజ్ఞతలని తెలియచేశారు.. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్, డా. ఎస్. చిట్టెమ్మ, ఎ. కిరణ్ కుమార్, డా.బి. త్రివేణి, డా.ఎస్. షమీవుల్లా, ఎస్.పావని, ఎం.భువనేశ్వరి, వి.హైమావతి, ఎం.పుష్పావతి, ఎం.సరస్వతి, బి. ఆనంద్, జి.మీనా, జి. ధనుంజయ,... తదితర అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది, విద్యార్థులు పాల్గొనీ శుభాకాంక్షలు తెలిపారని కళాశాల ప్రిన్సిపాల్ డా. కె.ప్రభాకర్ రెడ్డిగారు ఒక ప్రకటనలో తెలిపారు

## తోలుబొమ్మల కళాకారిణి దలవాయి శివమ్మకు ఆంధ్రప్రదేశ్ కళారత్న ఉగాది పురస్కారం.!



**అంకుశం న్యూస్ ధర్మవరం మార్చి 21:** దేశ, ప్రపంచ దేశాలలో తోలుబొమ్మల ఆటకు మంచి ప్రాధాన్యత చోటు చేసుకోవడం, మంచి గుత్తి పురాణం శ్రీ సత్య సాయి జిల్లా ధర్మవరం మండలంలోని నిమ్మలకుంట గ్రామానికి చెందిన తోలుబొమ్మల కళాకారుని దలవాయి శివమ్మకు దక్కింది. ఇందులో భాగంగానే ఉగాది పండుగను పురస్కరించుకొని ఇటీవల శివమ్మకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా ఆహ్వానం రావడం, తదుపరి శివమ్మ ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు చేతులమీదుగా కళా రత్న ఉగాది పురస్కారం అందుకోవడం పట్ల వారు సంతోషాన్ని వ్యక్తం చేశారు. దీంతో పాటు ముఖ్యమంత్రి 50 వేల రూపాయల నగదును ధ్రువపత్రమును అందజేశా. అంతేకాకుండా శివమ్మను ముఖ్యమంత్రి ప్రత్యేకంగా అభినందించడం తనకు ఎంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. నిమ్మలకుంట తోలుబొమ్మల కలకు దక్కిన గౌరవం అని కళా రత్న అవార్డును విజయవాడ లోని తుమ్మలపల్లి కళాక్షేత్రంలో అందుకోవడం ఆనందంగా ఉందని మరోసారి శివమ్మ సంతోషాన్ని వ్యక్తం చేశారు.